ఈనాడు
హనుమకొండ
గురువారం సెప్టెంబరు 18, 2025 5

# రాష్ట్రస్థాయి సైన్స్ సదస్సులో రాణించాలి

**నయీంనగర్, న్యూస్‌టుడే:** బెంగళూర్‌లోని విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నాలజీ మ్యూజియం ఆధ్వర్యంలో హనుమకొండ లష్కర్‌బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాసస్వామి అధ్యక్షత వహించారు. 'క్వాంటం ఏజ్ బిగిన్ పొటెన్షియల్ అండ్ ఛాలెంజ్' అనే అంశంపై జరిగిన సదస్సులో జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ధర్మసాగర్ మండలంలోని దిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి అపూర్వ శ్రీవాస్తవ, పెంబర్తిలోని ఏకశిల టెక్నో పాఠశాల విద్యార్థిని ఎం.మన్వితరెడ్డి, ఐనవోలు మండలంలోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థిని వై. రేష్మా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. న్యాయ నిర్ణేతలుగా శ్రవణకుమారి, బి.స్వప్న వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డీఈవో వాసంతి అభినందించారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థి రాష్ట్రస్థాయి సదస్సుల్లో పాల్గొంటారని డీఎస్‌వో శ్రీనివాసస్వామి పేర్కొన్నారు.



ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థిని అభినందిస్తున్న డీఎస్‌వో శ్రీనివాస్‌స్వామి